31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 10 జనవరి 2026

పేజీలు : 8

## కాంగ్రెస్ సర్కారుతో సొంతింటి కళ నెరవేరుతుంది

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు
- పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 9 :** పెద్దపల్లి పట్టణంలోని 13,14,32 మరియు 33 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ మరియు శంకుస్థాపనలు చేసి వారికి ప్రొసీడింగ్ పత్రాలను పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని అలాగే అర్హులందరికీ ఇంది రమ్మ ఇళ్లు మంజూరు 2లో

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చెక్కుల అందజేత



**చురకలు ప్రతినిధి, మల్యాల, జనవరి 9 :** కొండగట్టు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మల్యాల మండలం ముత్యం పేటలోని కొండగట్టులో జరిగిన ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించిన 31 బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 83 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్లు బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పులు చేసి సామాగ్రి తెచ్చుకున్న దుకాణదారులు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుస్థితిని చూసి ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ప్రమాద ఘటనను తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, జిల్లా నుండి సమగ్ర నివేదిక సమర్పించామని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రూ.83,12,000 రూపాయలు, విద్యుత్ సంస్థ నుంచి రూ.29 లక్షలు, డీఆర్డీఓ ద్వారా మరో రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు మళ్లీ యథావిధిగా వ్యాపారం చేసుకునేలా భవిష్యత్తులో కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాలను టెంపుల్ సిటీ కారిడార్గా అభివృద్ధి చేస్తామని. కొండగట్టు గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చె స్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ కొండగట్టు ప్రాంతంలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఉపాధి పొందుతున్న వారి దుకాణాల్లో అగ్ని ప్రమాదం వారి కుటుంబాలను చిన్నభిన్నం చేసిందన్నారు. వారి పరిస్థితి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా హామీ ఇచ్చిన మాటకు కట్టుబడి బాధితులను ఆదుకున్నామన్నారు. ప్రజల కష్టాల్లో తోడుంటానని ప్రభుత్వం ఏర్పడినప్పుడే చెప్పానుని, నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వం కొండగట్టు ఆలయ అభివృద్ధికి భారీ నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రమాద ఘటన తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి జిల్లా నుండి సమగ్ర నివేదిక సమర్పించా మని తెలిపారు. అగ్ని 2లో

## అరగుండాల ప్రాజెక్టులో నీటితో రైతుల కళ్లలో ఆనందం

- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి,బీర్‌పూర్,జనవరి 09 :** బీర్పూర్ మండలంలోని అరగుండాల ప్రాజెక్టులో నీరు చేరడంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అరగుండాల ప్రాజెక్టు మత్తడిని స్థానిక నాయకులు, రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అరగుండాల ప్రాజెక్టు ద్వారా చిత్రవేణిగూడెం, తాళ్లధర్మారం గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని, ఇటీవలే ప్రాజెక్టు స్లూయిస్ గేట్లు పాడపడంతో అరగుండాల కాలువ మరమ్మత్తులు చేపట్టి నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇటీవలే రైతులు తన దృష్టికి తీసుకవచ్చారని, దీంతో తాను జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్లతో మాట్లాడి అరగుండాల ప్రాజెక్టుకు ఎస్సారెస్పీ నీటి విడుదల రెండు రోజుల పాటు పెంచడంతో అరగుండాల ప్రాజెక్టు నిండుకుండాల మారిందన్నారు. దీంతో రైతులకు సాగునీటి కష్టాలు తీరాయని, నీటి విడుదల, నిధులను మంజూరు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ బిసత్యప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిఒక్కరు చదవడం, రాయడం నేర్చుకోవాలి

- వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం నాయక్



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 9 :** ప్రతి ఒక్కరూ రాయడం, చదవడం నేర్చుకోవాలి అని వయోజన డిప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పట్టణాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు చదవడం, వ్రాయడం నేర్చుకొనుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యూఎల్ఎల్ఎఎస్ పథకంలో భాగంగా అమ్మకు అక్షర మాల కార్యక్రమం నిర్వహించారు . మున్సిపాలిటీలలోని మహిళా సంఘం సభ్యులకు చదవడం రాయడం నేర్చు కోవడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య ప్రతినిధులు మరియు మెప్మా రిసోర్స్ పర్సన్లు తమ పరిధిలోని సమాఖ్య లలోని మహిళలు చదవడం,వ్రాయడం నేర్చుకునేలా రోజువారికి అనువైన సమయంలో సులువుగా చదువు నేర్చుకునేలా తీర్చిదిద్దిన అక్షర వికాసం పుస్తకం ద్వారా నేర్పించి గడువు లోగా వారికి చదువడం,వ్రాయడం నేర్పించాలని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పట్టణము లోని మహిళలందరు చదవడం, వ్రాయడం సులుకువుగా నేర్చుకునేలా పుస్తకాలను రూపొందిం చారని వాలంటీర్ల ద్వారా చదువు నేర్చుకొని స్వయంగా వ్రాయడం, చదవడం నేర్చుకొని అందరికి ఆదర్శంగా నిలవాలని,ప్రభుత్వ కార్యాలయాలో, బ్యాంకులలో స్వయంగా స్వయంగా దరఖాస్తులు 2లో

## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- నిషేధిత చైనా మంజా అమ్మకం, వినియోగంపై చట్ట ప్రకారం కఠిన చర్యలు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ మెట్ పల్లి, జనవరి 9 :** విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, నిషేధిత చైనా మంజా అమ్మకం, వినియోగంపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మెట్పల్లి పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసు కున్నారు. పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని,నేర నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ తనిఖీ చేశారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాల ను తరుచూ సందర్శించాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు,యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైత న్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు 2లో

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 9 :** జగిత్యాల జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేను సంఘ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా డా.మెట్టు దాసు,ప్రధానకార్యదర్శిగా సంఘ రత్నాకర్, కోశాధికారిగా కోల సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా పొట్టవతిని శాంత, గుమ్ముల తిరుపతి,ఉపాధ్యక్షులుగా అంకం పద్మ,వెంగళదాస్,గంగాధర్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 9 :** సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తానని ఆర్జీటు పరిధిలోని వికేపి గని ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య అన్నారు. శుక్రవారం వకీల్ పల్లె మైన్ నూతనంగా ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీభూమయ్య అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాకం శ్రీకాంత్ ' లను ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్ శుక్రవారం వకీల్ పల్లి ఫస్ట్ షిఫ్ట్ లో వీరి యొక్క పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో ఉద్యోగస్తులు అందరూ తమ హర్షం వ్యక్తం చేశారు .అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు మైన్ లో ఉన్న కొన్ని సమస్యలు వారు చెప్పడం జరిగింది సమస్యలని వెంటనే మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కారమయ్యే విధంగా చూస్తానని తెలిపారు 'ఈ యొక్క కార్యక్రమంలోబ్రాంచ్ సెక్రటరీలు కుమ్మరి విజయ్ అశోక్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మణ్ అజయ్ లీల శంకర్ సురేష్ శ్రావణ్ వినయ్ ఉదయ్ భాను భరత్ సుమన్ ప్రదీప్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు చదవడం,రాయడం నేర్చుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**వ్రాసుకొని అవసరమైన సేవలు,లబ్ది పొందాలని తెలిపారు. సిఆర్పిలు మాధవిలత,స్రవంతి అక్షరాశ్యత ప్రాముఖ్యతను వివరించి, వాలంటీర్లు మహిళలకు చదవడం, వ్రాయడం సులువైన పద్ధతిలో భోదించుటకు మార్గదర్శిని పుస్తకాన్ని అనుసరించాలని, మహిళలు చదవడం, వ్రాయడం నేర్చుకొనుటకు అక్షర వికాసం పుస్తకం ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యూఏల్ఎల్ఏ ఎస్ కార్యక్రమ నోడల్ అధికారి ప్రతాప్ రావు, మెప్మా ఎఓ శ్రీనివాస్ గౌడ్, డిఎంసి సునీత, టీఎంసీ రాధ, మహిళలు సమాఖ్య ప్రతినిధులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



**మొదటి పేజీ తరువాయి...**ప్రమాదంలో సర్వం కోల్పోయిన వ్యాపారులు ప్రభుత్వం అందించిన సహాయంతో తిరిగి వ్యాపారాలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాద బాధితులు ప్రభుత్వం తొందరగా స్పందించి ఆదుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిఆర్డినో రఘువరన్, ఎస్.ఈ సుదర్శన్, డి.ఈ గంగారాం, ఎమ్మార్వో, ఎంపిడివో, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి...** ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.సంక్రాంతి పండుగ సమయంలో చాలా మంది తమ స్వగ్రామాలకు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లడం వల్ల ఇండ్లు ఖాళీగా ఉండే అవకాశముందని, ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మలుచుకునే అవకాశముంటుందని, ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.నిషేధిత చైనా మాంజా అమ్మకం, వినియోగంపై



చట్ట ప్రకారం కఠిన చర్యలు...ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (నైలాన్ / సింథటిక్ దారాలు)ను విక్రయించినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, చైనా మాంజా విక్రయాలు, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మాంజా వల్ల మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పర్యావరణానికి, పక్షులకు, మనుషులకు తీవ్రమైన హానిని కలిగిస్తాయని, గతంలో అనేక ప్రమాదాలు, ప్రాణనష్టాలు సంభవించిన దృష్ట్యా జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా ని సాధించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా సంబంధిత సమాచారం ఉంటే తక్షణమే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారుతో సొంతింటి కళ నెరవేరుతుంది

**మొదటి పేజీ తరువాయి...** చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చాలా మేరకు సొంతిల్లు లేని పేద ప్రజలు ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుం దని తెలిపారు.ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లు కూడా అందించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు.పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని రహదారులను అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , ఎ.ఈ, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్‌కు వ్యతిరేకంగా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ మాస్ ధర్నా

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జనవరి 9 :** నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్ అసోసియేషన్ )అండ్ ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు కరీంనగర్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో మాస్ ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేజర్ పొన్నం అజయ్ గారికి మెమోరాండం అందజేసినారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టా ప్ర)కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కొట్లాడి పెన్షనర్స్‌కు పెన్షన్స్ సాధించి పెట్టిన బిఎస్ నకారా ఆశయాలను వమ్ము చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక



సవరణలు పెన్షనర్స్ బిల్లు 2025 లో భాగంగా వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తీవ్రంగా ఖండించినారు ఈ యాక్ట్ ప్రకారము పెన్షనర్స్ రెండు విధాలుగా విభజించబడి 31 డిసెంబర్ 2025 నాటికి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ ఇకముందు తమ పెన్షన్ లో ఎలాంటి పెరుగుదల లేకుండా నిరోధించే ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్‌తో పాటు బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ కు కూడా వేతన సవరణ వర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సవరణ సంఘాన్ని ఆదేశించాలని కోరినారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జనవరి 2026 నుండి వేతన సవరణ అమలు పరచి కమ్యూ టేషన్ రికవరీ పీరియడ్స్ 12 సంవత్సరాలకు కుదించాలని అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 65 సంవత్సరముల నుండి అమలు పరచి ఈపీఎస్ పెన్షనర్స్ కు కనీస వేతనము 9000 రూపాయలు నిర్ణయించి నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అన్నారు ఎనిమిదోవ వేతన సంఘము ఎన్పీఎస్ యుపిఎస్ పెన్షన్ విధాన రద్దు కొరకు సిఫారసు చేస్తూ పాత పెన్షన్ విధానము అమలు పరచబడునట్లు నివేదికలో పొందుపరచి పెన్షనర్లు ఏ చీకు చింతా లేకుండా సమాజంలో గౌరవంగా జీవించేటట్లు చూడాలని కోరినారు కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ కోశాధికారి ఇరువంటే తిరుమలయ్య బిఎస్ఎన్ఎల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి ఆదినారాయణ నాయకులు జి అంబరీష్ సిహెచ్ రాములు ఎస్ భద్రయ్య ఐ సుదర్శన చారి కే స్వామి రెడ్డి సిహెచ్ సత్యనారాయణ వి.వి గిరి వి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 9 :** చిన్నారులకు అంగన్వాడీల ద్వారా పౌష్టికారమైన ఆహారం అందించాలి అని రామగిరి మండలం సుందిళ్ల సర్పంచ్ ముసుగుల నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుందిళ్ల గ్రామంలోని అంగన్వాడి 2&4 సెంటర్లలో అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించి విద్యార్థులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల కేంద్రాలకు ప్రభుత్వం పౌష్టికరమైన ఆహారం అందజేస్తుందని పేర్కొన్నారు గర్భిణీ స్త్రీలు తప్పకుండా ఆహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్నారులకు సైతం అంగన్వాడీలో పెట్టే భోజనాన్ని తప్పకుండా తెర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు



జనగామ అను, బెల్లంకొండ విజయ తదితరులు పాల్గొన్నారు.

# చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమంపై రివ్యూ



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జనవరి 09 :** శుక్రవారం కోరుట్ల పట్టణంలో చెస్ నెట్‌వర్క్ అమెరికా అధ్యక్షులు సుధీర్ కోడాటి, చెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమంపై రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ ఆట విద్యార్థుల మేధస్సును పదును పెట్టడమే కాకుండా వారి చురుకుదనాన్ని పెంపొందించే అత్యుత్తమ క్రీడ అని అన్నారు చెస్ ద్వారా పిల్లల్లో మెదడు చురుకుగా పనిచేసి అకడమిక్‌గా ముందంజలో నిలిచే అవకాశాలు పెరుగుతాయని భవిష్యత్తులో వారు ప్రతిభావంతులుగా ఎదుగుతారని తెలిపారుఈ కార్యక్రమంలో చెస్ నెట్‌వర్క్ కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం నిజామాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ చౌడారపు రాంప్రసాద్ పాల్గొన్నారు అలాగే గిఫ్ట్ ఆఫ్ చెస్ మరి చెస్ నెట్‌వర్క్ సంయుక్తంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే మండల స్థాయిలో చెస్ శిక్షణా శిబిరాలుచెస్ టోర్నమెంట్లు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు చెస్ నెట్‌వర్క్ లక్ష్యం పిల్లలు యువతలో చెస్ ఆటపై ఆసక్తిని పెంచడం ఈ ఆట ద్వారా జీవితానికి అవసరమైన నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేయడమని వివరించారు ఈ దృష్టితో దాతల సహకారంతో తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారుప్రస్తుత 202526 విద్యా సంవత్సరం ముగిసే నాటికి మొత్తం 30,000 చెస్ బోర్డుల పంపిణీ పూర్తి చేయాలని చెస్ నెట్‌వర్క్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా వెల్లడించారు.

# చైనా మాంజల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బిఆర్ఎస్ నాయకుడు, న్యాయవాది ఆకుల ప్రవీణ్**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జనవరి 09 :** మెట్‌పల్లి పట్టణంలో చైనా మాంజల వాడకంవల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు మున్సిపల్ రెవెన్యూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు 19వార్డు ఇంచార్జి ,న్యాయవాది ఆకుల ప్రవీణ్ మాట్లాడుతూ,నిషేధిత చైనా మాంజల విక్రయాలు కొనసాగు తుండ టమే ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు.మున్సిపల్ ,రెవెన్యూ పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి షాపులు, గోదాముల్లో తనిఖీలు చేపట్టి అక్రమంగా మాంజలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా ఇంకా ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదనిఅలాగే పట్టణంలో ఇటీవల జరిగిన చైనా మాంజ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీహాస్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున తక్షణమే ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆకుల ప్రవీణ్ తెలిపారు.ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా మున్సిపల్, రెవెన్యూ, , పోలీస్ శాఖఅధికారులు సమన్వయంతో పని చేసి చైనా మాంజల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మెట్ పల్లి 19వ,వార్డు ఇంచార్జి,న్యాయవాది ఆకుల ప్రవీణ్ ఈ సందర్భంగా కోరారు.

# అంబరాన్ని తాకిన ముందస్తు సంక్రాంతి సంబురాలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 9 :** కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్ని తాకాయి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాల్లో సంక్రాంతి ఒక ముఖ్యమైన పండుగ అని తెలిపారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సందర్భంలో సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటామని వివరించారుఇళ్ల ముందర కల్లాపి జల్లి గొబ్బెమ్మలతో వాకిళ్లను అలంకరించడం, హరిదాసులు గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం నెలకొనడం సంప్రదాయమని చెప్పారు పతంగుల పోటీలు సంక్రాంతి ప్రత్యేకతని పేర్కొన్నారు అయితే పతంగులకు ఉపయోగించే మాంజా ధారాన్ని ప్రభుత్వం నిషేధించిందని దీని వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు ప్రజలు ఎవరు మాంజా ధారాన్ని ఉపయోగించకూడదని సూచించారు అనంతరం విద్యార్థులు భోగి మంటలు వేసి రకరకాల ముగ్గులు వేసి పాఠశాల ప్రాంగణాన్ని సంక్రాంతి శోభతో నింపారు విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్ చౌకి సుధా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గంజాయి తరలిస్తున్న యువకుడి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన ధర్మపురి ఎస్ఐ మహేష్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 9 :** ధర్మపురి నుండి గంజాయి తరలిస్తున్న యువకుడిని శుక్రవారం ధర్మపురి ఎస్ఐ గురక మహేష్ పట్టుకున్నారు.ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ధర్మారం మండలానికి చెందిన కూజాడి దుర్గాప్రసాద్ అనే యువకుడు 129 గ్రాముల గంజాయితో పట్టుబడినట్లు తెలిపారు.అతనిని పూర్తి స్థాయిలో విచారించగా మంచిర్యాలకు చెందిన కంద్రకొండ వెంకటేష్ అనే వ్యక్తి దగ్గర గంజాయి తీసుకున్నానని తెలపడంతో ధర్మపురి పోలీసులు కంద్రకొండ వెంకటేష్ని అదుపులోకి తీసుకొని విచారించగా తను మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గం జాయి కొనుగోలు చేసి విక్రయిస్తానని తెలిపినట్లు వెల్లడించారు. శుక్రవారం ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేష్ తెలిపారు.

## ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు

**-పాఠశాలలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (09) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల లోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు విద్యార్థిని, విద్యార్థులకు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. హరిదాసులు గంగిరెద్దులు భోగి కనుమ ఏర్పాట్లను చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఉత్సవాలను ఆడంబరంగా జరుపుకున్నరు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజా వినియోగిస్తే కఠిన చర్యలు




**చురకలు విలేకరి,మల్లాపూర్ జనవరి 9 :** ప్రజలకు ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, వినియోగించినా వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ ఎస్సై కె. రాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని, అలాగే చైనా మంజాతో గాలిపటాలను యువకులు ఎగరవేయాకుడదని హెచ్చరించారు. ఎవరికీ హానీ కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగరేసుకోనీ సంక్రాంతి పండగను జరుపుకోవాలని సూచించారు.

## పొలం బాట పట్టిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 9 :** ఇటీవల టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికై జగిత్యాల జిల్లాలో డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కన్నం హరిణి శుక్రవారం పొలంబాట పట్టారు. శిక్షణలో భాగంగా ధర్మపురి మండలంలోని బూరుగుపల్లి తిమ్మాపూర్ గ్రామంలోని వరి పొలాలను సందర్శించి అక్కడ ఉన్న వరివేస్తున్న మహిళలతో కలిసి నాట్లు వేసి వాళ్ళ జీవనోపాధి జీవన స్థితిగతులు గురించి తెలుసుకున్నారు.

## కృష్ణవేణిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 9 :** జగిత్యాల పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భోగి,సంక్రాంతి,కనుము పండుగల విశిష్టతలను కరస్పాండెంట్ రవీందర్రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతిలు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫెరోజ్,జానకి రామ్,అఖిల్,దివ్య,నిహారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**-ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 9 :** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మహంకాళి రాజన్నలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జనవరి 11న వరంగల్ లోలక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసిల సింహగర్జన సభవిజయవంతం చేయడానికి శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓసి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల టౌన్ హాల్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ టవర్ సర్కిల్,మార్కెట్,పాతబస్టాండ్,తహసీల్ చౌరస్తా,యావర్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు సాగింది. ఈసందర్భం గా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న, కో కన్వీనర్లు కోప్పెర వెంకట్ రెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మలు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తను డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం ఈనెల 11 న సాయంత్రం 3 గంటలకు హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఓసిల సింహగర్జన భారీ బహిరంగ సభకు ఓసి లంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో నాయకులు మోతే ఉమాపతి శర్మ, ఎన్నం రాంరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి, ఉత్తూరి గంగాధర్, అయిల్నేని స్వప్న, సంత గౌతమ్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, బండారి చంద్రశేఖర్, నూనె శ్రీనివాస్, కరండ్ల మహేష్, బొల్లం పాపన్న, యాంసాని శ్రీనివాస్, సంతోష్, సూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజాపై పోలీసుల ఉక్కుపాదం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 9 :** ప్రాణాలకు ముప్పుగా పరిణమించిన నిషేధిత చైనా మంజాను అరికట్టడంలో గతంలో మెట్ పల్లి పోలీస్ అధికారులు సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవిలు చేసిన కృషి ప్రజలు మరువలేనిది. పక్షి జాతులకే కాకుండా, మనుషుల ప్రాణాలకు కూడా ఈ మాంజా ముప్పుగా మారుతున్న తరుణంలో వారు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ అప్పట్లో సంచలనం సృష్టించింది.

**ఎప్పటికప్పుడు నిఘా, దాడులు...**

నిషేధిత మాంజా విక్రయాలను పూర్తిగా రూపుమాపాలనే లక్ష్యంతో సీఐ నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై చిరంజీవి బృందం పట్టణంలోని వివిధ దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, భారీ స్థాయిలో మాంజా గట్టలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రజలలో అవగాహన కేవలం దాడులకు పరిమితం కాకుండా, ప్రజలలో మార్పు తీసుకురావడానికి వారు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలల్లో అవగాహన కల్పించి విద్యార్థులకు చైనా మాంజా వల్ల కలిగే అనర్థాలను వివరించడం,వ్యాపారులను పిలిపించి, పర్యావరణానికి అలాగే ప్రాణాలకు కలిగే నష్టాన్ని వివరించి స్వచ్ఛందంగా విక్రయాలు ఆసేలా చేయడంతో పాటు నిబంధనలు అతిక్రమించిన వారిపై కూడా కఠినమైన కేసులు నమోదు చేసి చట్టం ముందు నిలబెట్టరు. వారసత్వం గా వచ్చే సంక్రాంతి పండుగ వేళ ఎంతో మంది వాహనదారులు, పక్షులు ఈ మాంజా కారణంగా గాయపడ కుండా ఉండటంలో వీరి పాత్ర కీలకం. విధినిర్వహణలో వారు చూపిన అంకిత భావం మెట్పల్లి ప్రజల మన్ననలు పొందింది.నేటికీ చైనా మాంజా నియం త్రణ గురించి ప్రస్తావన వస్తే, ఆనాడు వారు చేసిన పోరాటం ఒక ఉదాహరణ గా నిలుస్తుందని చెప్పుకుంటున్నారు.

**చైనా మంజా మెడకు చుట్టుకొని బాలుడికి గాయాలు..**

మెట్‌పల్లి పట్టణంలో చైనా మాంజా మరో చిన్నారి ప్రాణాల మీదకు తెచ్చింది .దుబ్బవాడకు చెందిన (శ్రీహాస్(4) గురువారం తన ఇంటి ముందు ఆడుకుంటుండగా చైనా మాంజా మెడకు చుట్టుకొని తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో హుటాహుటిన బాలుడిని నిజామాబాద్ తరలించగా అక్కడ వైద్యులు ఆ బాలుడికి 120 కుట్లు వేసి చికిత్స అందించారని సమాచారం, ఇకనైనా పోలీసులు, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు తమదైనా శైలిలో తనిఖీలు చేపట్టి చైనా మాంజా వి క్రయాలను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 9 :** స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.శ్రీనివాస్ లు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రకారం లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా లేదా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తేదీలోపు వారికి కేటాయించబడిన ఆరోగ్య కేంద్రంలలో సమర్పించాలని ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు - లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయాలని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేస్తే జరిమానా విధించబడడమే కాకుండా అందుకు ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానతో పాటు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేస్తామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎ.అంజిత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు ఇందీవర శామ్, అచ్యుత రావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జనవరి 9 :** ఆయిల్ ఫామ్ సాగు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా రాయితీలు అందిస్తున్నాయని ఏతకు. మమత తెలిపారు. శుక్రవారం మండలంలోని వెల్లుల్ల గ్రామాపంచాయతీ ఆవరణలో రైతులకు అయిల్ ఫామ్ సాగుపై అవగాహనా కల్పించారు. ఈ మేరకు ఏఈఓ మమత మాట్లాడుతూ మొక్కలపై రైతులకు 90 శాతం సబ్సిడీలు అందించడం కాకుండా దానికి సంబంధించి రైతు భూమిని బట్టి డ్రిప్ ఇరిగేశన్ సౌకర్యని కల్పిస్తుందని తెలిపారు. అలాగే ఈ పంట సాగు చేసిన వారికీ సంవత్సరానికి ఎకరం చొప్పున 4సంవత్సరాల వరకు రూ. 4200 రైతు ఖాతాలో జను అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు తిరుపతి, రాజకుమార్, రాజా రెడ్డి, జలపతి, అంజయ్య, రామకృష్ణ, అంజయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయాలపై తనిఖీలు




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 9 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ డి.రఘుచందర్ సూచనలతో జగిత్యాల పట్టణం లో ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ సిబ్బందితో కలసి జగిత్యాల పట్టణంలోని వ్యాపార కేంద్రాలలో,షాపులలో తనిఖీలు నిర్వహించారు.ప్రజలకు, మూగజీవాలకు,ఇతర జీవరాశులకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మంజాలు (పతంగులను ఎగురవేసే ప్లాస్టిక్ దారాలు) ఎవరైనా విక్రయిస్తున్నారా అని విస్తృత తనిఖీలు చేపట్టారు. ఒకవేళ ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఎవరైనా తీసుకువచ్చి విక్రయిస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని ఆ దిశగా సమర్థవంతంగా ప్రభుత్వం కృషి చేస్తుందని దోనూర్ సర్పంచ్ దాసరి పురుషోత్తం అన్నారు. శుక్రవారం దోనూర్ ప్రాథమిక పాఠశాల ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మరింత బలోపేతం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. అదేవిధంగా నాణ్యమైన పౌష్టిక ఆహారం మధ్యాహ్న భోజనంలో అందే విధంగా కృషి చేస్తుంది, ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల కు కంప్యూటర్ విద్య మరియు ప్రాథమిక పాఠశాలలో ఎల్ కెజి మరియు యూకేజీ వంటి తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజన బిల్లుల త్వరితగతిన చెల్లింపులు వేగంగా ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు, మండల విద్యాధికారి సీత లక్ష్మీ, ఉపసర్పంచ్ చిరుత ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట సరేందర్ ప్రధానోపాధ్యాయులు కేపప్నప్రియ, ఉపాధ్యాయులు కాసెట్టి రమేష్,వార్డు సభ్యులు కొత్త పెల్లి ఆశయ్య, మారంపల్లి గంగయ్య, రామడుగు జగన్ ముత్యం గంగారం, బుద్ధుల శ్రీలత, కళ్యాణపు అమృత తోట రమేష్ పంచాయతీ సెక్రెటరీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దు

**-డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి**

**-పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 9 :** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అలాగేవిద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి సూచించారు. గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాల పై అవగాహన లో భాగంగా – సే నో డ్రగ్‌లి అనే నినాదం తో శుక్రవారం కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డీసీపీ తెలిపారు. సైబర్ నేరాలపై డీసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని డీసీపీ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్క్రిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది. , గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ ,మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎస్సై కొట్టే ప్రసాద్, బంజారా ప్రవచనకర్త ఎస్ పి. నాయక్ ఏఎస్ఐ బాలాజీ నాయక్, సిబ్బంది జంగిలి రమేష్ , దాసి సతీష్, శ్రీనివాస్, ఎండి పసియోద్దీన్ మండలం ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### గర్భిణీ స్త్రీల,చిన్నారుల

# ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

**-హుజురాబాద్ ప్రాజెక్ట్ ఎసిడిపిఓ ప్రవళిక**



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 09 :** వీణవంక మండల పరిధిలోని శ్రీరాముల పేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభను జరుపుకున్నారు.హుజురాబాద్ ఏ సి డి పి ఓ ప్రవళిక ముఖ్యతిథిగా హాజరయ్యారు.వారుమాట్లాడుతూ..కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల,చిన్నారుల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమైన గుడ్లు,పాలు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుంది తెలిపారు. బాలామృతంను ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఇవ్వడం తో పాటు శుక్రవార సభ ద్వారా ఆరోగ్యంలో ఏర్పడే సమస్యలపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని,ఆ పాలే బిడ్డకు శ్రీరామరక్ష అని, అపోహాలు నమ్మవద్దని,పుట్టిన బిడ్డకు వెంటనే చను పాలు పట్టించాలని తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాడగోని తిరుపతి గౌడ్ ,గ్రామ కార్యదర్శి నరేష్,వీణవంక సెక్టార్ సూపర్వైజర్ పద్మ, పోషన్ ట్రాకర్ ఇన్స్పెక్టర్ నాగరాజు,అంగన్వాడి టీచర్ స్వర్ణ రాణి పిల్లలు పాల్గొన్నారు.

# సమ్మక్కసారలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవాలి

**-పటిష్ట బందోబస్త్ చట్ట ఉల్లంఘనలకు కఠిన చర్యలు**

**-వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి**



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 09 :** వీణవంక మండలంలో రానున్న సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.జాతరను భక్తిశ్రద్ధలతో, చట్ట నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. జాతర సందర్భంగా మద్యం సేవించి గొడవలకు దిగడం, అల్లర్లు సృష్టించడం,ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం,మహిళలు మరియు భక్తులకు అసౌకర్యం కలిగించే చర్యలు చేస్తే వాటిని సహించబోమని హెచ్చరించారు.చట్టాన్ని అతిక్రమించి ఏ విధమైన గొడవలు,హింసాత్మక చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారి స్పష్టం చేశారు.అవసరమైతే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు,ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు .పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే జాతరను సురక్షితంగా , విజయవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు.

# బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన బొప్పాపూర్ విద్యార్థులు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 09 :** అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈవై స్కిల్ బ్రిడ్జ్ వారి సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన బెబ్రాస్ ఇండియా ఛాలెంజ్ పరీక్షలో ఎల్లారెడ్డిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల బొప్పాపూర్ ఎనిమిదవ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఇన్ఫర్మేటిక్స్ కంప్యూటేషనల్ ఆలోచనలోని విభిన్న అంశాలు నైపుణ్యాలపై దృష్టి సారించే టాస్క్‌లను పూర్తి చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. టీ. మధు మాలతి గారు విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, జిల్లా కో ఆర్డినేటర్ ఎల్. మహేందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ ఎస్. మహేష్ పాల్గొన్నారు.

# వివేకానంద హాస్టల్ భవనం కూల్చివేత పనులకు టెండర్

**-కెఎంసి న్యూమెన్స్ హాస్టల్ (పాత) ఓపెన్ ఆక్షన్**

**చురకలు ప్రతినిధి,హనుమకొండ, జనవరి 09 :** కాకతీయ మెడికల్ కాలేజ్ హన్మకొండలో వున్న న్యూమెన్స్ హాస్టల్ (పాతది) వివేకానంద హాస్టల్ భవనం కుల్చివేత పనులకి సంబంధించిన టెండర్, ఓపెన్ ఆక్షన్ కోసం ఆమోదించిన వివిధ సంస్థల నుండి సీల్డ్ టెండర్లను కొరబడుతున్నాయి. టెండర్ నిబంధనలు, షరతులతో కూడిన దరఖావస్తు ప్రిన్సిపల్ కెఎంసి హనుమకొండ కార్యాలయం నుండి రూ: 2000-00 (రెండు వెయిలు మాత్రమే), ప్రిన్సిపల్ కెఎంసి హనుమకొండ పెరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెలించి పొంద వచ్చు, ఇది తిరిగి చెల్లించబడదు. టెండర్ దరాఖాస్తు విక్రయం తేదీ: 12 జనవరి నుంచి 22వరకు, ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు, టెండర్ స్వీకరణ చివరి తేదీ:23న సాయంత్రం 4:00 గంటల వరకు, టెండర్ తెరవబడ తేదీ: 24.01.2026 ఉదయం 11:00 గంటలకు ప్రిన్సిపల్ చాంబర్లో కెఎంసి హనుమకొండ నందు, ఈ.ఎం.డి మొత్తం ప్రిన్సిపల్, కెఎంసి హనుమకొండ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ: 25,000-00 చెలించ వలేను (ఇది తిరిగి చెల్లించబడుతుంది)

## ముందస్తు సంక్రాంతి

# పండుగ సంబరాలు



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 09 :** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను భోగి మంటలు వెలిగించి పతంగులు ఎగరవేసి ముందస్తు సంక్రాంతి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ శోభారాణి సర్పంచ్ జడల శ్రీకాంత్ పండగల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న ఇద్దరు పేద విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం, శ్రీనివాస్, వేణు,రవళి రజిత,అంగన్వాడీ టీచర్లు లావణ్య స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఫజుల్ రెహమాన్ మృతికి సంతాపం

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 09 :** కరీంనగర్ జిల్లా పాత్రికేయదిగ్గజం,రచయిత ప్రతిపక్షం డిజిటల్ పత్రిక సంపాదకుడు మహమ్మద్ ఫజుల్ రహమాన్ (66) మృతికి హుజురాబాద్ పాత్రికేయులు సంతాపం తెలిపారు.ఆరు రోజులుగా అయన హైదరాబాదు నిమ్స్‌లో క్యాన్సర్ చికిత్స పొందుతూ కన్నుమూశారు. మహమ్మద్ ఫజల్ రహ్మాన్ 1960లో ఆయన అంతకపేట గ్రామంలో జన్మించారు.1980 ప్రాంతంలో ఆంధ్రప్రభకు హుస్నాబాద్ విలేకరిగా జర్నలిస్టు జీవితం ప్రారంభించారు. అలాగే హైదరాబాదులో ఆంధ్ర జ్యోతిలో పనిచేశారు.తర్వాత దిశ, ముద్రలలో లో కూడా కొద్దికాలం పనిచేసిన అయన 'రెండేళ్ల క్రితం సొంతంగా 'ప్రతిపక్షం'



దినపత్రిక ప్రారంభించి సంపాదకులుగా పనిచేస్తున్నారు.1990 ప్రాంతంలో హుస్నాబాద్ పబ్లిక్ స్కూల్ పాఠశాల ప్రారంభించి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు.హుస్నాబాద్‌లో ప్రెస్ క్లబ్ ఆవిర్భావంలో జర్నలిస్టు సంఘం నిర్మాణంలో హుస్నాబాద్ యూత్ అసోసియేషన్ నిర్మాణంలో,స్ఫూర్తి అసోసియేషన్లో ఆయనకు అనుబంధం ఉంది.ఫజల్ రెహమాన్‌కు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. రెహమాన్ సార్‌తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న పాత్రికేయులు తమకు రెహమాన్ సార్‌తో ఉన్న అనుబంధాన్ని హుజురాబాద్ పాత్రికేయులు గుర్తు చేసుకున్నారు.అయన ఒక జర్నలిజంలో అంచెలంచెలుగా ఎదిగారని, నిరాడంబరంగా ఉన్నారని అన్నారు. అందరితోనూ కలుపుగోలుగా ఉండేవారని,జర్నలిజాన్ని దైవంగా భావించేవారని చివరి శ్వాస వరకు జర్నలిస్టుగానే ఉన్నారని సీనియర్ పాత్రికేయుడు ఆవునూరి సమ్మయ్య అన్నారు.ఆయనతో తనకు ఎంతో అనుబంధం ఉండేదని,రెండురోజుల క్రితమే హైదరాబాద్ నిమ్స్‌లో రెహమాన్‌ను చూసినట్లు అయన తెలిపారు.అయన దూరమవుతారని కలలో కూడా అనుకోలేదన్నారు. రెహమాన్ మృతికి వరంగల్ జిల్లా హనుమకొండ టియూడబ్ల్యూజె అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి,హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు,కామని రవీందర్, సీనియర్ పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి, మామిడి రవీందర్, గడ్డం ధర్మారెడ్డి, కేశిరెడ్డి నర్సింహారెడ్డి, కుడికాలు సురేష్ బాబు, అల్లి నరేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, మండల యాదగిరి, గడ్డం హర్షవర్ధన్, జడల మహేష్, పిల్లల సతీష్, టివీ 5 మక్సుద్, ఎన్టీవీ రాజు, టివి9 శ్రీధర్, టీన్యూస్ మహేష్, భరణి తదితరులు సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# ఓటరు జాబితాలో తప్పులు సవరించాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 9 :** ధర్మపురి పట్టణంలో ఓట్ల జాబితాలో తప్పుల తడకగా ఉన్నయని వాటిని వెంటనే సవరించాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పట్టణంలో ని వార్డులలో భార్య ఓటు ఒక వార్డులో భర్త ఓటు ఒక వార్డులో ఉన్నాయని నక్కలపేట, కమలాపూర్ ఇందిరమ్మ కాలనీలో స్వంత గృహాలు కట్టుకొని 10 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కూడా వారి ఓట్లు గతంలో కిరాయి ఉంటున్న వార్డులలోనే ఓట్లు ఉన్నాయన్నారు. 6వ వార్డ్ లక్ష్మీ నరసింహ కాలనీకి సంబంధించిన 180 ఓట్లు 14 వార్డులోకి వచ్చాయని, 13వ



వార్డులో దాదాపు 120 ఓట్లు ఇతర వార్డులకు సంబంధించిన ఓట్లు నమోదయ్యాయని, 9వ వార్డులో కూడా ఇలాంటి సమస్యలే కాకుండా మండలం లోని ఇతర ఊర్ల కు సంబంధించిన ఓట్లు కూడా వివిధ వార్డులలో ఇక్కడ నివాసం ఉన్నట్లు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని వార్డుల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ఇట్టి సమస్యలను పరిష్కరించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ కు వేర్వేరుగా ధర్మపురి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ముండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు చిలువేర్ శ్యాంసుందర్, ఒడ్నాల మల్లేశం, చిర్నేని నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు యూనస్, బండార్ అశోక్, తరాల కార్తీక్, గుర్రాల సుధాకర్, నాయకులు బాకీ శేఖర్, చుక్క రవి, అనంతుల లక్ష్మణ్, నక్క రాజేందర్, బెట్టి రాజన్న, నేముల సరేశ్, నూమిడి శ్రీను, అక్కనపెల్లి సురేందర్, మూటపెల్లి రాజేందర్, అంబటి లక్ష్మణ్, మొలుగూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై పోలీసుల కఠిన చర్యలు

**-గడిచిన ఏడాదిలో 750 సి.సి. కెమెరాల ద్వారా లక్షలాది కేసులు నమోదు**

**-ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణాలే అధికం**

**-నిబంధనలు పాటించకపోతే ఆన్‌లైన్ చలాన్లు తప్పవు**

**-ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. కరీం ఉల్లాఖాన్**



**చురకలు క్రైమ్ ప్రతినిధి: కరీంనగర్, జనవరి 9 ;** నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. గడిచిన ఏడాది లో నగరవ్యాప్తంగా వివిధ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ సంఖ్యలో కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. కరీం ఉల్లాఖాన్ వెల్లడించారు.నగరంలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన 750 అత్యాధునిక నిఘా నేత్రాల ద్వారా, సిబ్బంది ప్రమేయం లేకుండానే ఆన్‌లైన్ పద్ధతిలో ఈ చలానాలు నమోదు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గత ఏడాది నమోదైన కేసుల వివరాలు: ఉల్లంఘన రకం – కేసుల సంఖ్య ట్రిపుల్ రైడింగ్ – 68,484,హెల్మెట్ లేని ప్రయాణం – 59,426, రాంగ్ సైడ్ డ్రైవింగ్ – 36,211, ఆన్ రోడ్ పార్కింగ్ – 16,607,సెల్ ఫోన్ డ్రైవింగ్ – 6,662 డ్రంక్ అండ్ డ్రైవ్ – 3,242,నెంబర్ ప్లేట్ లేని వాహనాలు – 3,148. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, "నగర ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. కేవలం జరిమానాల కోసం కాకుండా, ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలనే ఉద్దేశంతో ఈ నిఘాను ఏర్పాటు చేశాం. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం మరియు రాంగ్ సైడ్ డ్రైవింగ్ మానుకోవాలని" కోరారు. ముఖ్యంగా యువత ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే సి.సి. కెమెరాల ద్వారా నేరుగా చలాన్లు ఇంటికి వస్తాయని, కావున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జనవరి 9 :** మెట్‌పల్లి మండల ఆత్మకూర్ పెద్ద చెరువు, బొమ్మేన కుంటను దగ్గరలో ఉన్న వరద కాలువ నీటిని లిఫ్ట్ చేసి నింపడానికి కొంతకాలంగా గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరగాశుక్రవారం ఇరిగేషన్ ఈఈ సురేష్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రూట్ ను సరిశీలించారు.వరద కాలువ నుంచి నీటిని లిఫ్ట్ చేసి చెరువులను నింపడంతో దాదాపు 700ఎకరాల వ్యవసాయ సాగు భూములకు నీరు అందడమే కాకుండా చుట్టూపక్కల ఉన్న బోరు బావులకు నీరు చేరి ప్రజలకు నీటి కష్టాలు కూడా ఉండవని గ్రామస్తులు తెలుపగా గ్రామస్తుల సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం లిఫ్ట్ కు సంబంధించి నిధులను విడుదల చేయాలని కోరారు. క్షేత్ర స్థాయి పర్యటనలో ఈ అరుణ్, ఏఈ తిరుపతి, సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉప సర్పంచ్ తిరుపతి, మగ్గిడి భూమా రెడ్డి, చౌటుపల్లి అంజయ్య,లక్కం మహిపాల్, దుద్దుల తిరుపతి, విడిసి చైర్మెన్ రమేశ్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**-వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్**



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 09 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో నిషేధిత చైనా మాంజా విక్రయా లపై గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు, తాత్కాలిక విక్రయ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా చైనా మంజావల్ల ద్విచక్ర వాహనదారులతో పాటు చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందనిదుకాణదారులకు తెలియజేయడం జరిగింది. అలాగే,ఎవరైనా నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించటం జరిగింది.నిషేధిత చైనామంజా పతంగులు అమ్మకాలు జరుప కూడదని షాపుల యజమానుల కు ఎస్సై సూచించారు.

## అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతంను కలిసిన కాంగ్రెస్ నేతలు



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జనవరి 09 :** ఏఐసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ జాతీయ అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతంను తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం ఆధ్వర్యంలో హైద్రాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో కలుసుకుని పూల బోకె తో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ స్టేట్ కమిటీ వైస్ చైర్మన్, దళిత రత్న నత్తి కొర్నేల్,టిపిసిసిఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ డాక్టర్ మడికొండ శీను ఎస్సీసెల్ వైస్ చైర్మన్ దళిత రత్న హర్షం అశోక్ రాష్ట్ర ఎస్సీసెల్ స్టేట్ కన్వీనర్ దబ్బెడ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

**-కుల సంఘాల అభివృద్ధి రూ.50 లక్షల నిధులు మంజూరు**

**-మంత్రి అడ్లూరికి ధన్యవాదాలు తెలిపిన నాయకులు**




**చురకలు విలేకరి,ధర్మపురి, జనవరి 9 :** ధర్మపురి అభివృద్ధి కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పట్టణ అభివృద్ధి కోసం వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్ తెలిపారు .శుక్రవారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో సిఎస్ఆర్,ఎస్టిఎఫ్ గ్రాంట్ల నుండి సుమారు ఒక కోటియాభైలక్షల రూపాయలు వరకు వివిధ కుల సం ఘాల భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేసారని ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల తరపున మంత్రి లక్ష్మణ్ కుమార్ ధన్యవాదాలు తెలుపారు .అదే విధంగా మంత్రి స్వంత నిధుల నుండి కూడా వివిధ అభివృద్ధి పనుల కొరకు నిధులను కేటాయించడం జరిగిందని, సిఎస్ఆర్ గ్రాంట్ నుండి 50 లక్షల రూపాయలు, ఎస్ఎఫ్ నుండి సుమారు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,గత రెండు సంవత్సరాల కాలంలో టియూఏస్ఐడీసీ నిధుల నుండి సుమారు 12 కోట్ల రూపాయలు వ్యయంతో వివిధ వార్డులో రోడ్డు నిర్మాణాలు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వాటి నిర్మాణ పనులు కూడా చివరి దశలో ఉన్నాయని,అదే విధంగా ఎక్స్టెన్షన్ ఆఫ్ పోల్స్ కింద సుమారు 4 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు.నగర అభివృద్ధి కింద 15 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.28లక్షల రూపాయల వ్యయంతో కేవలం పట్టణంలోనే 150 కరెంట్ పోల్స్ వేయడం జరిగిందని హిందుస్తాన్ ఏరోనాటికల్ సంస్థ వారు కూడా ధర్మపురిలో పర్యటించి డిగ్రీ కళాశాలను నిర్మించడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సివరెజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా రూ.17 కోట్ల రూపాయలు నిధుల విడుదలకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అది కూడా చివరి దశలో ఉందన్నారు.రానున్న పుష్కరాలకు కూడా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేస్తామని,పట్టణంలో ఉన్న ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంలో అమృత్ పథకం కింద కూడా పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిసిరిశెట్టి రాజేష్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు సింహారాజు ప్రసాద్, రఫియోద్దీన్, అప్పం తిరుపతి, కుమ్మరి రవి, కాసెట్టి రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా

# ముందస్తు సంక్రాంతి వేడుకలు



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 09 :** సంక్రాంతి సంబరాలు తెలుగు సాంస్కృతి అద్దంపట్టేలా వివిధ పల్లెలలో,పట్టణాలలో కుటుంబ సభ్యులు,పిల్లలు ఆనందోత్సవాలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ అని పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయురాలు లింగమ్మ అన్నారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో విజ్ఞాన్ పాఠశాల యందు పండుగ వాతావరణం తలపించే విధంగా సంక్రాంతి సంబరాలు మహోత్సవానికి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం,పల్లెల ప్రాముఖ్యతను తెలుపుతామని వారు చెప్పారు. ముఖ్యంగా రైతులకు చాలా గొప్ప పండుగని అదేవిధంగా మహిళల సైతం ఈ పండుగను చాలా విశిష్టంగా పరిగణిస్తారని వారు తెలిపారు. ఈ పండుగ లో ప్రధానమైనటువంటిది ముగ్గులు చాలా సృజనాత్మకంగా ఆకర్షణీయంగా వేస్తారని మరియు పిండివంటలు చాలా రుచికరంగా చేయడమే కాకుండా పేదవారికి పంచి పెట్టడం చాలా గొప్ప అనుభూతిని స్తుందని వారు అన్నారు.మహిళలు గౌరీ దేవి వ్రతాన్ని ఆచరించి మాంగల్యాన్ని మరియు అష్టైశ్వర్యాలను పొందుతారని వారు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించినటు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ప్రాంగణాన్ని అందంగా పల్లె వాతావరణం తలపించే విధంగా అలంకరించి ఆలోచింపజేశారు. సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టాలైన భోగి,నోములు,భోగి పళ్ళు, మంగళ గౌరీవ్రతం తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా పండుగ విశిష్టతను తెలుపుతూ అద్భుతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు రజిత,మల్లేశ్వరి,పావని,ఆయా రామక్క, తల్లిదండ్రులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

**-తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

**-రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 9 :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఈరోజు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, రంగంపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సీఐ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. బీసీ వెల్ఫేర్ శాఖ నుండి రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ వాడుతామని, సీట్ బెల్ట్ పెట్టుకుంటామని, వాహన సంబంధిత అన్ని పత్రాలు సరిగా ఉంచుకునేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించి వారి వద్ద నుండి ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తాం అని అండర్ టేకింగ్ పత్రం తీసుకురావాలని విద్యార్థులకు పత్రాలు అందజేయడం జరిగింది.లి ఈ అవగాహన కార్యక్రమంలో సీఐ ట్రాఫిక్ అనిల్ కుమార్, ఎస్ ఐ సహదేవ్ సింగ్ ప్రిన్సిపాల్ మణిదీప్తి గారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ రిజర్వేషన్లపై అన్నీ ఊహాగానాలే




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 9 :** రేపోమాపో మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. ఐతే.. హుజురాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్, కౌన్సిలర్ల రిజర్వేషన్లు ఎలా వస్తాయి? అన్న విషయమై ఉత్కంఠ నెలకొనగా రాజకీయ వర్గాల్లో మాత్రం జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఎవరికి వారే..రిజర్వేషన్లపై తమకు తోచినట్లుగా ,అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నారు.అయితే తాజా మాజీ కౌన్సిలర్లు తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రావాలని కోరుకుంటున్నారు.అయితే.. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఫైనల్ చేస్తారని తెలుస్తోంది.అలాగే ఆయా వార్డుల్లో ఉన్న సామాజిక వర్గ ఓట్లను కూడా పరిగణలోకి తీసు కుని రిజర్వేషన్లు వస్తాయని భావిస్తున్నారు.ఉదాహరణకు ఎస్సీల ఓట్లు ఎక్కువగా ఉన్న వార్డులో రిజర్వేషన్ కూడా ఆ సామజిక వర్గానికే రావచ్చుని అభిప్రాయం ఉంది.ఐతే..ప్రభుత్వం రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తుందనే అంశాన్ని అధికారులు కూడా చెప్పలేకపోతున్నారు.ఇదంతా ఎన్నికల కమిషన్ చేతిలో ఉంటుందని తమ పరిధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ తప్పితే..ఏమి ఉండదని వారు చెప్తున్నట్లు తెలుస్తోంది.రిజర్వేషన్లు రొటేషన్ పద్ధతిన మారుతాయని కూడా కొందరు చెప్తున్నారు.గతంలో మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళకు వచ్చింది .ఈ సారి ఎవరికి వస్తుందనే అంశం పైనా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఏది ఏమైనా రిజర్వేషన్ల కేటాయింపు అంశంలో ఎన్నికల కమిషన్ ఎలాంటి పద్ధతి అవలంభి స్తుంది? ఇందులో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్,వార్డుల రిజర్వేషన్లు ఏమొస్తాయి? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

# మృతుల కుటుంబాలకు మంత్రి అడ్లూరి పరామర్శ





**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 09 :** జగిత్యాల జిల్లాలోని పెగడపెల్లి మండలంలో పలు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. నంచర్ల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రాములుగౌడ్ తల్లి మల్లవ్వ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపి.గంగ్ర వెంకట్రావు తండ్రి ముత్యంరావు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు..మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.